

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# 3 రోజులు 438మందికి పరీక్షలు

**ఆమనగల్లు, జనవరి21, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు రెండవ విడత కంటి పరీక్షల శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. ప్రజలు భారీగా తరలివచ్చి తమ నేత్రాల ఆరోగ్య పరిస్థితులను పరీక్షించుకుంటున్నారు. మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో జనవరి 19న ప్రారంభమైన కంటి వెలుగు పథకంలో మూడు రోజులలో 438 మంది హాజరై ఉచితంగా తమ కళ్ళను నిపుణుల సమక్షంలో పరీక్షించుకున్నారు. అందులో 201 మంది పురుషులు, 237 మంది స్త్రీలు ఉన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పార్కిసితిత్ నరేందర్, క్యాంపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంజుల దేవి, క్యాంపు కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డిల పర్యవేక్షణలో కంటి వైద్య నిపుణులు నవీన్ ప్రజలకు కంటి పరీక్షలు చేశారు. కాగా శిబిరానికి హాజరైన వారికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు, మందులను పంపిణి చేశారు. అలాగే తగు సలహాలు సూచనలు అందజేశారు.

## ఆయుష్మాన్ భారత్ నమోదు చేసుకోండి



కుమ్మరిగూడలో కేవైసీ నమోదు చేస్తున్న నాయకులు

**షాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :**
తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ నమోదు చేసుకోవాలని సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో కేవైసీ సెంటర్‌లో నమోదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఆయు ష్మాన్ భారత్ నమోదు చేసుకోవాలన్నారు. ఇందు కోసం గ్రామాల్లో కేవైసీ నడుస్తుందని, అర్హులైన వారందరూ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఆయుష్మాన్‌భారత్ ద్వారా రూ.5లక్షల వరకు వైద్య సదుపాయం పొందవచ్చునన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ స్కీంలను కలిపి అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు పోనమోని రమేష్‌యాదవ్, కేవైసీ సెంటర్ నిర్వాహకులు కిరణ్, గ్రామస్థులు ఉన్నారు.

## కాందిశీకుల భూమిని కాపాడాలని తహసీల్దార్‌కు బిజెపి వినతి



అత్వెల్లిలోని కాందిశీకుల మిగులు భూమిని చూపిస్తున్న బిజెపి

**మేడ్చల్, జనవరి 21. ప్రభాతవార్త :**
మేడ్చల్ మున్సిపల్ పరిధి అత్వెల్లి గ్రామంలోని చిన్నతోట పక్కన ఉన్న సర్వే నెంబర్ 307లో గల కాందిశీకుల భూమిని కాపాడాలని మేడ్చల్ తాహసీల్దార్‌కు బిజెపి నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు జాకట ప్రేమ్‌దాస్ మాట్లాడుతూ ...అత్వెల్లి గ్రామంలో గతంలో వందల ఎకరాల భూమిని అధికార పార్టీ కనుసన్నల్లో కొంతమంది ప్రభుత్వ భూములను గ్రామ పేద ప్రజలకు ఇస్తామని చెప్పి రాజకీయ పలుకుబడి ఉన్న బడా బాబులకు కట్టబెట్టారని అన్నాడు. ఆ సమయంలో చాలా మంది పేదలు ఈ తతంగాన్ని వ్యతిరేకిస్తూ పోరాటం సాగించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రస్తుతం భూముల ధరలకు రెక్కలు వచ్చి ఆకాశాన్నంటడంతో మిగులు ఉన్న భూమిని కూడా కబ్జా చేయడానికి సన్నాహాలు జరుగతున్నాయిని అన్నాడు. కబ్జాకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరాడు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఈశ్వర్ కుర్మ, వడ్ల వెంకటేష్, రొయ్యపల్లి శ్రీనివాస్, దర్శనాల ఎల్లం, దుందిగల్ల సుదర్శన్ పాల్గొన్నారు.

## శివాలయంలో మాసశివరాత్రి ప్రత్యేక పూజలు

**శామీర్‌పేట, జనవరి 21, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని శ్రీభవాని రామలింగేశ్వరస్వామి (శివాలయం) ఆలయంలో మాసశివరాత్రిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు జరిగాయి. శామీర్‌పేటలోని శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అర్చనలు, అభిషేకాలు ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన పూజారి జి.మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. శామీర్‌పేట గ్రామానికి చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకుని పూజలో పాల్గొన్నారు.



శామీర్‌పేటలోని శ్రీభవాని రామలింగేశ్వరస్వామి (శివాలయం)లో ప్రత్యేక పూజలు జరిగిన దృశ్యం

# కంటి వెలుగు శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్



వికారాబాద్ కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ నిఖిల,తదితరులు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఆమోయ్‌కుమార్, తదితరులు

### వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను నాణ్యతతో, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత, సంబంధిత ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ..కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్‌లను సంబంధిత అధికారులను సిఎస్ అభినందించారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు క్యాంపులు జరుగుతాయని శని ఆదివారాలు క్యాంపులు ఉండవని సిఎస్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9=15 లోపు కంటి వెలుగు క్యాంపుల సమాచారం అప్ డేట్ చేయాలని సిఎస్ సూచించారు. జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా కంటి వెలుగు క్యాంపులో పర్యటించాలని జిల్లా కలెక్టర్‌లు సదరు బృందాల ఫీడ్ బ్యాక్ తీసుకుని మరింత మెరుగ్గా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ నిఖిల అధికారులతో మాట్లాడుతూ...క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు కంటి వెలుగు శిబిరాలను సందర్శిస్తూ ప్రజలు పెద్ద మొత్తంలో ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్‌లు ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతూ వార్డు అధికారులు, రిసోర్స్ పర్సన్‌లకు వేర్వేరుగా పనులు అప్పజెప్పి కంటి పరీక్షలు పెద్ద మొత్తంలో చేసుకునేలా చూడాలని తెలిపారు. అధికారులు ప్రణాళికబద్ధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకుని వెళ్లాలని సూచించారు. వికారాబాద్ కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, డిఆర్‌ఓ అశోక్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వాన్ కుమార్, డిపిఓ తరుణ్ కుమార్, పరిగి కొడంగల్ మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, వికారాబాద్ మున్సిపల్ ఇంచార్జీ రామకిషన్‌లు, పాల్గొన్నారు.

### రంగారెడ్డిజిల్లా కలెక్టరేట్‌లో

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 21, (ప్రభాతవార్త) :** రంగారెడ్డిజిల్లాలో నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు శిబిరాలను నాణ్యతతో, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమార్ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వైదన ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శ్వేత మహంతి, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు పలు సూచనలను, సలహాలను అందజేశారు. జనవరి 19, 20వ తేదిల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కంటి వెలుగు శిబిరాల వివరాలను వైద్య శాఖ అధికారులు వివరించారు. రెండు రోజుల్లో 3,81,426 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 97,335 మందికి రీడింగ్ కళ్ళద్దాలను పంపిణీ చేశామని, 77,142 ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను ఆర్డర్ చేశామని వైద్యాధికారులు తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ... కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్‌లను, సంబంధిత అధికారులను సీఎస్ అభినందించారు. ప్రతి సోమవారం నుంచి శుక్రవారం వరకు క్యాంపులు జరుగుతాయని, శని ఆదివారాలు క్యాంపులు ఉండవని సీఎస్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9.15లోపు కంటి వెలుగు క్యాంపుల సమాచారం ఆప్‌డేట్ చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాలోని ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా కంటి వెలుగు క్యాంపులో పర్యటించాలని జిల్లా కలెక్టర్‌లు సదరు బృందాల ఫీడ్‌బ్యాక్ తీసుకొని మరింత మెరుగ్గా కంటి వెలుగు శిబిరాల నిర్వహణ చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. జిల్లాలో కంటి వెలుగు క్యాంపు నిర్వహణ సమయంలో పక్కాగా ట్యాబ్ ఎంట్రీ వివరాలు నమోదు కావాలని, ప్రతి రోజు ట్యాబ్ ఎంట్రీ పర్యావేక్షించాలని సీఎస్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆమోయ్‌కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో రెండు రోజుల్లో 17892 మందికి జిల్లాలో కంటి పరీక్షలు నిర్వహించి 3959 మందికి రీడింగ్ కళ్ళద్దాలు అందించామని తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్‌కుమార్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేర్‌ఆఫ్ బిఆర్‌ఎస్ పార్టీ

-ఉద్యమకారులను విస్మరించం సముచిత గౌరవం ఇస్తాం
-ఉద్యమకారుడు అమరుడైన సిరిపురం యాదయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం : మంత్రి సబితారెడ్డి

**కందుకూరు, జనవరి 21, ప్రభాతవార్త:**
నిత్యం ప్రజల మద్యఉంటు ప్రజా సమస్యల పరిష్కారం తోపాటు పార్టీ అభ్యున్నతికి పాటుపడుతున్న నాయకులు కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర మఖ్య మంత్రి బిఆర్‌ఎస్ అధినేత పిలుపు మేరకు మహేశ్వరం నియోజక వర్గం కందుకూరు మండలం తూర్పు డివిజన్ గ్రామాలు గుమ్మడవెల్లి అకులమైలారం, బేగరికంచ, అన్నోజిగూడ, గూడూరు, కొలన్‌గూడ, మాదాపురం, జబ్బార్‌గూడ, తిమ్మాపురం, అగర్‌మియాగూడ, సరస్వతిగూడ, లేమూరు, బైరాగూడ, రాచులూరు, బేగంపేట, కటికపల్లి గ్రామలకు చెందిన బిఆర్‌ఎస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, గ్రామకమిటీలు అనుబంద సంఘాల ప్రతినిధులు అభిమానులతో గుమ్మడవెల్లి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన అత్మీయ సమ్మేళన కార్యక్రమంలో చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గం ఎంపి జి రంజిత్‌రెడ్డి, జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు మన్నె జయేందర్ అద్యక్షతన జరిగిన ఈ సమ్మెళనాన్ని ఉద్దేశించి మాట్లాడారు.... ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో బిఆర్‌ఎస్ పార్టీ 8 సంవత్సరాల కాలంగా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. దేశ ప్రజలు కేసిఆర్ నాయకత్వం వైపు చూస్తున్నారని దేశ ప్రయోజనాల దృష్ట టిఆర్‌ఎస్ పార్టీ భారత రాష్ట్ర సమితిగా (బిఆర్‌ఎస్) ఏర్పడిందన్నారు. ఎక్కడైనా పనిచేసే వారికి ప్రజలనుండి గుర్తింపు లబిస్తుందని ఈ విషయాన్ని గుర్తించి ప్రతి కార్యకర్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిజేయాలన్నారు. ఈ రోజు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హతను బట్టి కొన్నయినా గడప గడపకు చేరాయని తెలిపారు. ఇది కార్యగర్తలకు గర్వకారణమని విపక్షాలముందు తలెతి నిల్చునే అవకాశం దక్కుతుందన్నారు. రాబోయే రోజులలో ఈ ప్రాంతం రూపురేకలు మారనున్నాయని అభివృద్దిలో దూసుకు పోనుందని తెలిపారు. ఈ ప్రాంతానికి పార్మా యూనివర్సిటి, మెడికల్‌కాలేజీ రానున్నాయని యువతకు ఉపాది అవకాశాలు రానున్నాయన్నారు. ఇదే కార్యకర్తల మనోదైర్యానికి నిదర్షనమన్నారు. ఈ సందర్బంగా జిల్లా పార్టీ అధ్యక్షులు ఇబ్రాహింపట్నం శానససభ్యులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల వారిగా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని కమిటి సభ్యులు కొన్ని ఇండ్లను తీసుకుని వారివద్దకు వెళ్లి బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎన్ని అందాయని వారికి వివరించాలన్నారు. అదేవిదంగా మండలం యూనిట్‌గా తీసుకుని కమిటీ ఏర్పడాలని గ్రామాలను సమన్వయంతో నడిపించాలని సూచించారు. పార్టీ బలంగా ఉంటేనే ప్రభుత్వం బలంగా ఉంటుందని ప్రభుత్వం బలంగా ఉంటేనే ప్రజలు అనందంగా ఉంటారని దానికి కార్యకర్తలే అయువు పట్టుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ... బిఆర్‌ఎస్ కార్యకర్తలు ఒక కుటుంబంగా నిలవాలని ఒక విజన్‌తో పనిచేస్తే సాధించలేనిదంటు ఏది ఉండదన్నారు. సిఎం కేసిఆర్ అలా విజన్‌తో పనిచేసి దేశ ప్రజలను తమవైపు తిప్పుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా కావాని ప్రజలు ఎదురు చూస్తున్నారని అదే స్ఫూర్తిగా తీసుకుని విపక్షాల నోర్లు మూయించాలని బిఆర్‌ఎస్ కార్యకర్తలు పిలుపు నిచ్చారు. సైనికులుగా పనిచేసే నాయకురాలు మనకు ఉన్నారని అబివృద్ధి అంటే సబితమ్మ అని వారి సేవలకు పలితం దక్కేలా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, జిల్లా గ్రంధాలయసంస్థ చేర్మెన్ యస్ వెంకట్‌రమణారెడ్డి, ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, అర్‌బిఎస్ మండల కన్వీనర్ బిఆర్ క్రిష్ణరాంభూపాల్‌రెడ్డి, నాయకులు చిరసాయిలు, జి లక్ష్మినర్సింహ్మారెడ్డి, అంజయ్యగౌడ్, గణేష్‌రెడ్డి, పున్నబిక్షపతి, విఘ్నేశ్వర్‌రెడ్డి, నందీశ్వర్, మేఘనాద్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, లక్షన్‌నాయక్, రజిత, జయమ్మ, శకుంతల, తో పాటు అయా గ్రామాల ప్రజా ప్రతినిదులు నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



గుమ్మడవెళ్ళి గ్రామంలో జరిగిన బిఆర్‌ఎస్ పార్టీ అత్మీయ సమ్మేళనం

## అభివృద్ధి పనులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే

- ధన్యవాదాలు తెలిపిన ప్రజాప్రతినిధులు



ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతున్న కొందుర్గు నాయకులు..

**కొందుర్గు, జనవరి 21, (ప్రభాతవార్త) :**
మండలానికి వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ఆదివారం ప్రజాప్రతినిధులు ధన్యావాదాలు తెలిపారు. ఆదివారం ఉదయం బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే స్వగ్రామం ఎక్లాస్‌ఖాన్‌పేటలోని ఆయన ఇంటికి వెళ్లి శాలువాలు కప్పి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల పరిధిలోని బైరంపల్లి, లాలాపేట్, లక్ష్మీదేవిపల్లి, చెర్కుపల్లి, విశ్వనాథ్‌పూర్, ఆయోధ్యపూర్ తాండ గ్రామాలకు నూతనంగా పంచాయితీ భవనాలు నిర్మించేందుకు 20లక్షల చొప్పున నిధులు, అలాగే సిమెంటురోడ్లు నిర్మించేందుకు గాను ఆయోధ్యపూర్ తాండకు 46 లక్షలు, ముట్పూరుకు 10లక్షలు, వెంకిర్యాలకు 7 లక్షలు, ఉమ్మెంత్యాలకు 5లక్షలు, తంగెళ్లపల్లికి రూ.5లక్షలు, శ్రీరంగాపూర్‌కు 5లక్షలు, రేగడిచిల్కమర్రికి రూ.5లక్షలు, పులుసు మామిడికి రూ.5లక్షలు, పర్వతాపూర్‌కు రూ.5లక్షలు, లక్ష్మీదేవిపల్లికి రూ.3లక్షలు, చెర్కుపల్లికి రూ.5లక్షలు, పాత ఆగిర్యాలకు 4లక్షలు, గంగన్నగూడకు 3లక్షలు, లాలాపేటకు రూ.2.50 లక్షలు మహాదేవ్‌పూర్‌కు 2లక్షలు. టేకులపల్లికి రూ.2.50 లక్షలు, ఉత్తరాశిపల్లికి రూ.2.50లక్షలు నిధులు ఎమ్మెల్యే మంజూరు చేయించారని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఇంకా అదనపు పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, లింగంగౌడ్, రాంరెడ్డి, భ్యాగరి నర్సింలు, రాంచంద్రయ్య, ఆంజనేయులు, పసుపుల నర్సింలుతో పాటు నాయకులు సయ్యద్ సాధిక్, రమేష్‌రెడ్డి, పోతురాజు, గోపాల్, భీమయ్య, ప్రేమ్‌కుమార్, వెంకటేష్, సత్యం, జహంగీర్, శేఖర్, గోపాల్‌నాయక్, గోవింద్, మాసయ్యగౌడ్, ఆషయ్య, దర్గా రాంచంద్రయ్య, కుమ్మరి బాల్‌రాజ్, అబ్దుల్ కలామ్, రాజారామేశ్వర్‌రెడ్డి, తుప్పురి రవి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలి

-విద్యాశాఖ మంత్రి సబితారెడ్డికి వినతి

**షాద్‌నగర్, జనవరి 21, (ప్రభాతవార్త) :**
రాష్ట్రంలో అనాథల హక్కులకోసం మందకృష్ణ మాదిగ ఎంతో కృషి చేస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకే శనివారం రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో రావుగాళ్ల బాబు మాదిగ, ఎమ్మెస్పీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంఛార్జీ మద్దిలేటి మాదిగ, ఎంఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంఛార్జీ పెంటనోళ్ల నర్సింహ మాదిగ తదితరులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ అనాథలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ నర్సింహ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... అనాథ పిల్లల సంక్షేమం, సంరక్షణ కోసం కేసీఆర్ ఇచ్చిన హామీలను మంత్రికి గుర్తు చేసి అనాథలను ఆదుకోవాలని కోరామన్నారు. అదేవిధంగా వారికి విద్యా, ఉద్యోగం, ఉపాధి, సంక్షేమం, సంరక్షణతో పాటుగా గుర్తింపుకు స్మార్ట్‌కార్డులు సంహించాల్సిన బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని వారు కోరారు. 2015లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను నేరవేర్చి రిజర్వేషన్లతో పాటుగా ప్రతి జిల్లాలో అనాథ గురుకులాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి సబితాఇంద్రారెడ్డిని కోరామని అన్నారు. కార్యక్రమంలో శంకర్‌రావు, కొత్తూరు రమేష్, బక్కని రవి, బొర్రా రవి, కట్ట జగన్, గండిపేట గణేష్, తోట్ల శ్రీనివాస్, ఉపేంద్ర, ఎర్ర కృష్ణ, చిన్నోళ్ల అనంతయ్య, కల్లెపల్లి బాలరాజ్ పాల్గొన్నారు.



మంత్రి సబితాఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## జిల్లాలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాలు : జిల్లా కలెక్టర్ హరీశ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 21, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 79కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్నట్లు, ప్రజల కోసం అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నగరం నుంచి సిఎస్ శాంతికుమారి కంటి వెలుగు శిబిరాల పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు కంటి వెలుగు శిబిరా లు నిర్వహించాలని, శని, ఆదివారం రోజుల్లో శిబిరాలు ఉండవని అన్నారు. ఆ తరువాత జిల్లా అధికారులతో ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ కంటి పరీక్షలకు వచ్చె ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ, పోలీసు సంబంధిత అధికారుల సమన్వయంతో శిబిరాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. జిల్లాలో నిర్వహి స్తున్న ప్రతి శిబిరాన్ని పర్యవేక్షిస్తూ సమయ పాలన పాటించే విధంగ పరిశీలించటం జరుగుతుందన్నారు. కంటి వెలుగు శిభిరాల పై అప్రమత్తంగ ఉండాలని, క్షేత్రస్థాయిలో అవస రమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను ప్రతి రోజు క్వాలిటీ కంట్రోల్ బృందాలు పర్యవేక్షించాలన్నారు. బఫర్ వైద్య బృందాలతో వివిధ వర్గాల ప్రజలకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయను న్నట్లు వివరించారు. కళ్లఅద్దాల స్టాక్‌పై అధికారులు రెగ్యులర్‌గా సమీక్షించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, డిఎంఅండ్‌హెచ్‌ఓ శ్రీనివాస్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు ఆనంద్, క్యాంపు మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, అప్టోమెట్రిస్టు, ఆయాశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హరీశ్,పాల్గొన్న తదితరులు

## నేడు టిఎస్‌పిఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఎఇఇ పోస్టులకు పరీక్షలు : కలెక్టర్

-జిల్లాలో పరీక్షలు రాయనున్న అభ్యర్థులు 16,214మంది

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 21, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో 22న (ఆదివారం) ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్‌లో ఎఇఇ పోస్టుల కోసం పరీక్షలు జరుగుతున్నట్లు అభ్యర్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ పేర్కొన్నారు. శనివారం ఆయన పేర్కొంటూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో మొత్తం అభ్యర్థులు 16,214మంది ధరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరగు అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఫోటో అస్పష్టంగ వచ్చినా, కనిపించనంత చిన్నగా వచ్చినా, ఫోటోలేకుండ సంతకం లేకుండా వచ్చినా అభ్యర్థులు తమ వెంట మూడు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలను గెజిటెడ్ అధికారిచేత అటెస్ట్ చేయించుకుని తగు హామీ పత్రంతో పరీక్షా హాల్ ఇన్విజిలేటర్‌కు అందించాలన్నారు. లేనిచో పరీక్షలకు అనుమతించటం జరగదన్నారు. ఫోటో గుర్తింపు కల్గిన ఆధార్, డ్రైవింగ్‌లైసెన్, పాస్‌ఫోర్టు, పాన్‌కార్డు, ఓటరు కార్డు, బ్యాంకు పాస్‌బుక్ ఏదైఆన ఒకటి వెంట తీసుకరావాలన్నారు. ఉదయం పరీక్షకు అభ్యర్థు లకు 9.45గంటల వరకు, మధ్యాహ్నం పరీక్ష అభ్యర్థులకు 2.15గంటల వరకు పరీక్షల హాల్‌కు అనుమతించబడుతుందన్నారు. ఆ తరువాత గేట్స్ మూసివేయటం జరుగుతుందన్నారు. సకాలంలో అభ్యర్థు లు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓఎంఆర్ షీట్‌లో సరిగ్గా బబ్లింగ్ చేయాలని, లేనియో ఓఎంఆర్ జవాబు పత్రం చెల్లబాటు కాకుండా పోయే ప్రమాదం ఉందని ఆయన సూచించారు.

## సిఎం సహాయనిధి చెక్కులు ఇచ్చిన ఎమ్మెల్యే



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

**నందిగామ జనవరి21,ప్రభాతవార్త :**
నందిగామ మండలం మజీద్ మామిడిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధిత లబ్ధిదారులకు శనివారం ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అందజేశారు.అపరెడ్డి గూడ గ్రామానికి చెందిన ఎన్.రాంగోపాల్‌కు రూ.48 వేలు,మామిడి గ్రామానికి చెందిన కృష్ణయ్యకు రూ.16వేల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.సిఎం సహాయనిధి నిరుపేదలకు వరమని బాధిత లబ్ధిదారులు ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సందర్భంగా బాధిత లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు,ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి,అప్పరెడ్డి గూడ సర్పంచ్ జె.కె నర్సింలు ,సింగిల్ విండో చైర్మన్ అశోక్,చీకూర్తి సుదర్శన్,గోపాల్ రెడ్డి,చంద్రారెడ్డి, శరత్, తదితరులు ఉన్నారు.

## గ్రామ ప్రథమ పౌరులకు సన్మానం

**-నాలుగేండ్లు పూర్తి చేసుకున్న పదవి కాలం**

**-ఆలయాల్లో పూజలు చేసిన వైనం**

**నందిగామ జనవరి21,ప్రభాతవార్త :**
గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచ్‌ల పదివికాలం నాలుగేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురు నాయకులు సర్పంచ్‌లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కొతనత సంవత్సరంలో కొత్త వ్యూహాలతో ఏర్పాటు చేసుకున్న ప్రణాళిక సత్ఫలితాలివ్వాలని మనో ఏడాది పాటు ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం కల్పించేలా దీవించమని దేవాలయాల్లో పూజలు చేసి భగవంతుని వెడుకున్నారు.గ్రామాభివృద్ధియి అన్ని మౌలిక సదుపాయాలకు సరిపడ నిధులు సమకూరాలని కొరుకున్నారు.బిఆర్ఎస్ అధినేత,సిఎం కెసిఆర్ నేతృత్వంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్,హయాంలో గ్రామాలు, తండాలు మరింత పురోగతి సాధిస్తుందని సర్పంచ్‌లు ఆకాంక్షిస్తున్నారు.

## పల్లె ప్రకృతి వనంలో బోరు మోటారు ప్రారంభం



కాచవాని సింగారం పల్లె ప్రకృతి వనంలో బోరు మోటారును ప్రారంభించిన సర్పంచ్ వెంకట్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:**
మండలంలోని కాచవాని సింగారంలోని పల్లె ప్రకృతి వనంలో నూతనంగా తవ్వించిన బోరుబావికి శనివారం బోరు బిగించి ఆన్‌చేసినట్లు సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి తెలిపారు. హరితహారంలో నాటిన మొక్కల పరీరక్షణకు బోరుబావి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ సిహెచ్. గీత, కార్యదర్శి డి. వేణుగోపాల్, వార్డు సభ్యులు మట్ట విష్ణు గౌడ్ తదితరులున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నేతలు

**మేడ్చల్, జనవరి 21. ప్రభాతవార్త :**
పెన్షన్ దారులకు అందించే బెనిఫిట్స్‌ను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌రావు కోరాడు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను శనివారం మేడ్చల్‌లోని సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీన పెన్షన్‌ను అందించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విదంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, గడువు ముగిసిన రెండవ పీఆర్సీ కమిషన్‌ను అపాయింట్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఏ బాలమల్లేష్, కార్యదర్శి వివిఎస్ఎస్ఎన్ మూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శి బర్మ శ్రీధర్‌రావు, సలహదారుడు ఎస్ మాణిక్ రావు, ఏటిఓ యాదగిరి, ఎస్‌టిఓ రవీందర్‌గౌడ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సీడిసి రుణాలను మాఫీ చేయాలని చైర్మన్‌కు వినతి



చైర్మన్ దూదిమెట్ల బాలరాజుకు వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి జనవరి21,ప్రభాతవార్త :**
రాష్ట్ర వ్యాప్తంగా ఏన్సిడిపి నుంచి రుణాలు పొందిన గొల్ల,కురుమల రుణాలను ప్రభుత్వం పరంగా మాఫీ చేయాలని కోరుతూ గొర్ల,మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్‌కు మాజీ ఎంపిపి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనిఆవస్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా రాధాకృష్ణ యాదవ సంఘం వెల్జాల్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వెల్జాల్ నుంచి యాదవులు పొందిన రుణాలును మాఫీ చేయాలని చైర్మన్‌కు వినతి అందసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గట్టుఇప్పలపల్లి సర్పంచ్ వెంకటయ్య ,విష్ణువర్ధన్ ,యాదవ్ సంఘం అధ్యక్షుడు జంగయ్య, మల్లేష్,వెంకటయ్య,హన్మంత్ యాదవ్,జగన్ ,నర్సింహులు, శ్రీను, ఆంజనేయులు, రాములు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జనవరి21,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని మదాయిపల్లి గ్రామానికి చెందిన భయ్యా నారాయణ అనారోగ్యంతో మరణించడంతో ఈ విషయం స్థానిక వార్డు సభ్యుడు భయ్యా గౌరయ్య ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజీజ్ ,వార్డు సభ్యులు బయ్య గౌరయ్య,నాయకులు గుల్ల రామస్వామి,భయ్యా ఇస్త్రారి,బయ్య నరసింహ, శీలం,శ్రీను,బయ్య వెంకటేష్,వద్దే రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సుకు, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చాం

**-ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98శాతం పూర్తి చేశాం : సర్పంచ్ కవితవేణుగోపాల్‌రెడ్డి**

**-నాలుగేళ్లలో 6కోట్ల33లక్షలతో గ్రామాభివృద్ధికి కృషి**

**-గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గంకు సన్మానం**

**-అభివృద్ధి పనుల కరపత్రం విడుదల చేసిన వైనం**

**శామీర్‌పేట, జనవరి 21, ప్రభాతవార్త**
తుర్కపల్లి గ్రామాభివృద్ధి కోసం గత నాలుగు సంవత్సరాలలో సుమారు 6కోట్ల 33లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టటం జరిగిందని, పాలక వర్గం, అధికారుల, ప్రజాప్రతినిధుల, గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు చేశామని తుర్కపల్లి గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్, ఎంపి, ఎమ్మెల్యే, ప్రభుత్వ పలు రకాల నిధులు ఎంబి రికార్డుల ప్రకారం సుమారు 4కోట్ల63లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేయటం జరిగిందని, సుమారు 1కోటి70లక్షల రూపాయల వరకు దేవాలయాల అభివృద్ధి, పాఠశాలల, గ్రామంలో పలు అభివృద్ధి పనులకు దాతల నుంచి, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు చేయటం జరిగిందన్నారు. శనివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామ పంచాయతీలో గత నాలుగు సంవత్సరాలలో చేపట్టిన ప్రభుత్వ, ఇతర నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వివరాలను గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి నిధుల ఖర్చుల వివరాలను కరపత్రంను విడుదల చేశారు. గత సర్పంచు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98శాతం వరకు ఇప్పటి వరకు పూర్తి చేశామన్నారు. ఆ తరువాత అభివృద్ధికి సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గంను గ్రామ సర్పంచు సన్మానించారు. ఆ తరువాత గ్రామ సర్పంచును పలువురు సన్మానించారు. ఈ సందర్భంగ సర్పంచు జి.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తుర్కపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగ తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు. నాలదీనిలో స్థానిక ఎమ్మెల్యే,మంత్రి మల్లారెడ్డి కోటా నుంచి 10లక్షల రూపాయలు, మల్కాజ్‌గిరి ఎంపి ఎ.రేవంత్‌రెడ్డి ఎంపి కోటా నుంచి నిధులు 15లక్షల రూపాయలు, జిల్లా పరిషత్ (జడ్పీటిసి) ఎం.అనితలాలయ్య నుంచి 10లక్షల రూపాయలు, మండల (ఎంపిటిసి) నిధుల నుంచి 2లక్షల70వేల రూపాయలు, ఎన్ఆర్ఇజిఎస్ నిధులు సుమారు 7లక్షల రూపాయలు, వారి వారి సహకారంతో నిధులు అంది అభివృద్ధి పనులు చేపట్టటం జరిగిందన్నారు. గ్రామంలో ఉపసర్పంచు యూసుఫ్‌బాబ, వార్డుసభ్యుల, కార్యదర్శి, సిబ్బంది,ప్రజల సహకారంతో తుర్కపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టటానికి, సమస్యలు పరిష్కరించుకోవటానికి సమన్వయంగ సమిష్టి కృషి జరిగిందని సర్పంచు జి.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. జి.పి.నిధులు, వివిధ రకాల ప్రభుత్వ నిధులతో చేపట్టిన వాటిని వివరించారు. గ్రామంలో సిసి రోడ్లకు 63లక్షల,95వేల853రూపాయలు ఖర్చు చేయటం జరిగిందన్నారు. సిసి కెమరాల కోసం 5లక్షల రూపాయలు, జడ్పీహెచ్ఎస్, అంగన్‌వాడి ఎలక్ట్రికల్ వర్క్స్,రిపేర్‌లకు 4,83,206 రూపాయలు, గ్రావెల్ వాటికి 5,80,253రూపాయలు, హైమాస్ట్ లైట్లకు 47,69,440రూపాయలు,ఎల్ఇడిల కోసం 13,47,421రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. మార్కెట్ షెడ్ కోసం 7లక్షల 46వేల633రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. కాంపౌండ్‌వాల్స్, ఇతర పెండింగ్ పనుల పూర్తి కోసం 12లక్షల28వేల248రూపాయలు ఖర్చు చేసినట్లు వివరించారు. ట్రాక్టర్స్, ట్రాలీస్,వాటర్‌ట్యాంకర్, ఇతర ట్రాక్టర్‌ల కోసం 8,96,200రూపాయలు ఖర్చు చేశామన్నారు. గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం పూర్తికి 62,01,813రూపాయలు ఖర్చు చేయటం జరిగిందన్నారు. నీటి సరఫరాకు సంబంధించి పైప్‌లైన్, హరితహారంకు వాటర్ కోసం, ఓఎస్‌హెచ్ఆర్ ట్యాంక్‌ల కలర్స్,పలు రకాలుగ వాటర్ కోసం 17,89,670రూపాయలు ఖర్చు చేయటం జరిగిందని, నాలుగేళ్లలో జిపి సిబ్బంది వేతనాలు సుమారుగ కోటి20లక్షలు జిపి నిధులు ఇవ్వటం జరిగిందన్నారు. పల్లె ప్రకృతివనం, డంపింగ్‌యార్డు,వైకుంఠదామం, మంకిఫుడ్ కోర్టు, హరితహారం పనులకు పలు వాటికి ఎన్ఆర్ఇజిఎస్ నిధులు సుమారు 7లక్షల రూపాయలు ఖర్చు చేయటం జరిగిందన్నారు. తుర్కపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసుకోవటం జరిగిందన్నారు. దేవాలయాల అభివృద్ధికి, పాఠశాలల సౌకర్యాలు అభివృద్ధి కోసం దాతల నుంచి, సిఎస్ఆర్ నిధులు సుమారు 1కోటి70లక్షల రూపాయల వరకు దాతల నుంచి, పరిశ్రమల వారి సహకారంతో పనులు చేపట్టటం జరిగిందన్నారు. అందరి సహకారంతో మరో ఏడాదిలో తుర్కపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని,గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు, గ్రామ ప్రజలకు అందరికి గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి దన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచు యూసుఫ్‌బాబ, వార్డుసభ్యులు బి.లక్ష్మిశేఖర్, సిహెచ్ భూలక్ష్మిదామోదర్, ఆర్.యాదగిరి, యు.చంద్రారెడ్డి, ఎన్.సునీతభాస్కర్, డి.మమతబిక్షపతి, బి.నరేందర్, కె.సుమలతమురళీకృష్ణ, డి.విజయ్ ముదిరాజ్, వి.గీతావాసుదేవ్, డి.భాస్కర్, గ్రామపంచాయతీ కార్యదర్శి పి.రవీందర్‌రెడ్డి, బిల్‌కలెక్టర్ డి.వెంకటేశ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



తుర్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి అభివృద్ధి పనుల వివరాల కరపత్రం విడుదల చేయగా పాలకవర్గంకు సన్మానాలు జరిగిన దృశ్యం

## గిరిజన విద్యార్థి చదువుకు ఉప్పల ట్రస్ట్ చేయూత



**తలకొండపల్లి జనవరి21,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం తుమ్మలకుంట తండా గ్రామపంచాయతికి చెందిన నిరుపేద గిరిజన విద్యార్థినీ మూడవత్ సైలు తండ్రి పేరు బాబు లాల్ నాయక్ కళాంజలి ఆఫ్ నర్సింగ్ కాలేజ్ బిఎస్సీ సెకండ్ ఇయర్ చదువుతున్న విషయం స్థానిక సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకుపోవడంతో వెంబడే స్పందించిన జడ్పిటిసి తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అమ్మాయి ఉన్నత చదువులకు 15వేల రూపాయలను ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ ,స్థానిక సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్ ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్,మాజీ సింగల్ డైరెక్టర్ రమావత్ పాండు నాయక్,ఎం రుప్లా నాయక్,జుమ,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి సాయం

**తలకొండపల్లి జనవరి21,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటుబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణంలో భాగంగా శనివారం పేరుపేదల కుటుంబానికి చెందిన జోగు బజార్ , చెవిటి లక్ష్మయ్యల ఇంటి ఫినిషింగ్ కోసం ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జోగు రమేష్,సర్పంచ్ లలిత జ్యోతయ్య,యువ నాయకులు చెవిటీ విజయ్ కుమార్,వార్డు సభ్యులు ఎల్లయ్య,రాములు,చెవిటి లక్ష్మయ్య,రాములు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జనవరి21,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామపంచాయతీకి చెందిన దోడి నరసింహ రోడ్డు ప్రమాదంలో మరణించారు. దింతో కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఐక్య త ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి నరసింహ కుటుంబానికి 5వేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు.అదే విధంగా కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మల్లేష్ తాహిర్ చెన్నయ్య,శ్రీను,నరసింహ,ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ యాదయ్య,భరత్ రెడ్డి,శివ ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు విరాళం



శామీర్‌పేట పిఎస్‌కు విరాళంగ 50బారికేట్స్‌ను సిఐ సుధీర్‌కుమార్‌కు అందజేసిన మెడికవర్ ఆసుపత్రి ఇన్‌చార్జి వైద్యులు, పాల్గొన్న ఎస్ఐలు తదితరులు

**శామీర్‌పేట, జనవరి 21, ప్రభాతవార్త**
శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం భేగంపేట్ మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం 50బారికేడ్స్‌ను విరాళంగ అందించినట్లు శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు మెడికవర్ ఆసుపత్రి ఇన్‌చార్జి డాక్టర్ రిషికేష్ విచ్చేసి అందజేశారు. బారికేడ్స్ అందజేసినందుకు సిఐ వారికి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి ఇంచార్జి డాక్టర్ రిషికేష్, సుదాకర్, ఎస్ఐలు రవికుమార్, మునీందర్, అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

**- పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి**

**షాద్‌నగర్, జనవరి 21, (ప్రభాతవార్త) :**
ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవార్చుకోవాలని, దైవ చింతనతోనే మనిషికి మనశాంతి లభిస్తుందని పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. కొందుర్గు, జిల్లెడ్ చౌదరిగూడ మండలాలకు చెందిన సుమారు 270 మంది శివస్వాములు శ్రీశైలానికి పాదయాత్ర చేస్తూ ఉప్పునుంతల మండలం మామిళ్లపల్లి గ్రామానికి చేరుకున్నారు. శనివారం పాదయాత్రగా వెళుతున్న శివస్వాములకు పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరులకు ఉపకారం చేయడంలో ఎంతో సంతోషం, ఆనందం ఉంటుందని, ఆ ఆనందాన్ని వేల కట్టలేమని ఆయన అన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవార్చుకొని పరులకు ఉపకారం చేయడం నేర్చుకోవాలని ఆయన ఆకాక్షించారు. ఒకరికి ఒకరం సహాయం చేసుకుంటేనే కాద మానవాళి మనుగడకు ఓ అర్థం, పరామర్థం ఉంటుందని అన్నారు. యువలకులు భక్తి భవన అలవార్చుకోవాలని, తద్వార మనశాంతి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు భూపాలచారి, ఈసరి సత్యం, యాదవ్‌రెడ్డి, నరేందర్, యాదయ్య, అంజియాదవ్, మధుసూదన్, హరీష్, నాయకులు విజయ్ భాస్కర్, మోహన్‌సింగ్, వెంకటరెడ్డి, నరసింహయాదవ్,, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఆకుల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న శివస్వాములతో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు

# నేడు ఘట్‌కేసర్‌లో శ్రీఘట్టుమైసమ్మ జాతర

**-తరలివస్తున్న భక్తజనం...ఏర్పాట్లుపూర్తి -మంత్రి మల్లారెడ్డి రాక..గట్టి బందోబస్తు**



ఘట్‌కేసర్‌లోని శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవాలయం



కొండపైన ముగ్గురు అమ్మల దేవాలయ ం


**ఘట్‌కేసర్, జనవరి 21,ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ ప్రజలు తమ ఇంటి ఇలవేల్పుగా కొలిచే శ్రీగట్టుమైసమ్మ జాతర ఆదివారం జరుగనుంది. అమ్మవారి పండుగను ఘనంగా జరిపించేందుకు దేవాదాయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే ఆదివారం ఇక్కడ జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ప్రజలు ఉదయమే గుట్ట పరిసర ప్రాంతాలలో గుడారాలు వేసుకొని బోనాలు సమర్పించి పండుగ జరుపుకుంటారు. అమ్మవారికి డప్పుశబ్దాలు, పోతరాజుల నృత్యాల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. ఆదివారం ఆలయ ముందు వేసిన ప్రత్యేక స్థలంలో మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారి రంగం కార్యక్రమం నిర్వహించనున్నారు. శ్రీగట్టుమైసమ్మ, శ్రీమహంకాళీ, శ్రీకరకాళమ్మ వార్లకు అలంకరణ, అభిషేకం, బోనాల ఉత్సవం జరుగునుంది. దేవస్థానం ఈఓ భాగ్యలక్ష్మి, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ వేమనరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బండారి అంజనేయులుల ఆధ్వర్యంలో జాతరకు తగిన ఏర్పాట్లను చేశారు. జాతరకు హైదరాబాద్, నల్లగొండ, యాదాద్రిభువనగిరి, సిద్దిపేట్, మెదక్, రంగారెడ్డిజిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలిరానుండటంతో అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నారు. దేవస్థానం ట్రస్టుబోర్డు పదవీకాలం ముగియడంతో దేవాదాయశాఖ అధికారులే జారతను నిర్వహిస్తున్నారు. జాతరకు పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. ఆలయ మెట్ల దారిని, ప్రవేశద్వారాలను రంగులు వేసి తోరణాలు, పూలతో ముస్తాబుచేశారు. బైపాస్‌రహదారి ప్రక్కనున్న నిషిజ వెంచర్ ఆవరణలో వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయించారు. కొండపైన గట్టుమైసమ్మ అమ్మవారి ప్రాంగణాన్ని రంగులు వేసి విద్యుత్‌దీపాలతో అలంకరించారు. భక్తులు ఇబ్బంది లేకుండా అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా క్యూలైనులో రెండువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు. కొబ్బరికాయ, బోనం, కోళ్లు, మేకలను అమ్మవారికి సమర్పించే భక్తులకు టికెట్లు నిర్ణిత ధరలతో టికెట్లు ఇస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది ద్వారా ట్యాంకుల్లో మంచినీరు, పారిశుద్య పనులు చేసి, వీధిదీపాలు ఏర్పాటు చేశారు. జాతరలో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. రెండువైపులా సర్వీస్‌రోడ్డు, శివారెడ్డిగూడ మారుతీనగర్, ఎదులాబాద్ రోడ్డు అంబేద్కర్‌నగర్ ఎరుమల్లెవాగు మీదుగా భక్తులు దేవాలయానికి చేరుకోవడానికి రోడ్డును మట్టి పోసి సిద్దం చేశారు. జాతర సజావుగా ముగిసేలా ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు సహరించాలని ఈఓ కోరారు. గుట్ట పరిసరాల్లో శనివారమే పెద్దసంఖ్యలో టెంట్లు వేసుకొని పట్టణ ప్రజలు స్థలాలు స్వాధీన పరచుకున్నారు. జాతర సందర్భంగా పలు చోట్ల ప్రజాప్రతినిధులు, నాయకులు కటౌట్లు ఏర్పాటు చేశారు. జాతరలో తినుబండారాలు, పిల్లల ఆట వస్తువుల దుకాణాలు పెద్ద సంఖ్యలో వెలిశాయి. కాగా జాతరలో పోకిరీల బెడద లేకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

**...జాతరకు భారీ పోలీసు బందోబస్తు...**

జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మల్కాజిగిరి ఏసిపి నరేశ్‌రెడ్డి పర్యవేక్షణలో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డితో పాటు ప్రముఖులు ఆదివారం మధ్యాహ్నం దేవాలయానికి రానుండటంతో తగిన బందోబస్తు కల్పిస్తున్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు కుశాయిగూడ ట్రాఫిక్ విభాగం పోలీసులు అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు. గుట్ట పరిసరాల్లో 12 చోట్ల సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసి జాతరను పర్యవేక్షిస్తున్నారు. బందోబస్తుకు రాచకొండ మల్కాజ్‌గిరి సబ్‌డివిజన్‌లోని ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు, 20 మంది ఎస్ఐలు, 120 మంది పోలీసు సిబ్బందితో పాటు ప్రత్యేక బృందాలను వినియోగిస్తున్నారు.

## తుర్కపల్లి అనాధ ఆశ్రమంలో పండ్లు పంపిణీ

**శామీర్‌పేట, జనవరి 21, ప్రభాతవార్త**
తుర్కపల్లిలోని అనాధ ఆశ్రమం సేవ్‌ఆల్‌రీచ్‌ఆల్ లో వృద్దులకు,పిల్లలకు కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్, పలువురు నాయకులు పాల్గొని పండ్లు పంపిణీ చేశారు. శనివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలోని అనాధ ఆశ్రమంలో వృద్దులకు, పిల్లలకు పండ్లు పంపిణీ చేసి కెసిఆర్ సేవాధళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ తన పుట్టిన రోజును అనాధ ఆశ్రమంలో అనాధల మధ్య జరుపుకున్నారు. దీనికి ముందుగా మంత్రి మల్లారెడ్డిని, బిఆర్ఎస్ నాయకులు మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి వచ్చి ఆశీస్సులు అందుకున్నారు. రాజకీయంగ మరింత రాణించాలని సేవా కార్యక్రమాలను నిర్వహించాలను సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, ఉపసర్పంచు ఎన్.రమేశ్, బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, ఎండి గౌస్, వార్డు సభ్యులు నవీన్‌ముదిరాజ్, శ్రీకాంత్‌గౌడ్, బి.శశికాంత్, టి.కుమార్, తదితరులు పాల్గొన్నారు.



తుర్కపల్లిలోని సేవ్ ఆల్ రీచ్ ఆల్ అనాధ ఆశ్రమంలో అనాధ వృద్దులకు పండ్లు పంపిణీ చేసిన కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్, పాల్గొన్న తదితరులు

## సిసి రోడ్డు పనులకు భూమిపూజ : చైర్మన్ చంద్రారెడ్డి



**నాగారం జనవరి21,ప్రభాతవార్త :**
ప్రజలకు రోడ్డు సౌకర్యం కొరకు శక్తివంచన కృషి చేస్తానని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 16వ.వార్డు నేతాజీ నగర్ రోడ్డు నెంబర్ 9లో మున్సిపల్ నిధుల నుండి 10లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులకు చైర్మన్ చంద్రారెడ్డి భూమిపూజ చేశారు.అనంతరం వార్డు సమస్యలపై పాదయాత్ర నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ స్థానిక కౌన్సిలర్ బదనపురం శ్రీనివాస్ ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఇన్ముల్‌నర్వలో సంత్ సేవాలాల్ మహారాజ్ వీధి నాటకం

**-రూ.2లక్షలు వెచ్చించి సేవాలాల్ నాటకాన్ని ఆడించిన బీఆర్ఎస్ నాయకుడు గోపాల్‌నాయక్**



వీధి నాటకం వేసిన వారితో ప్రజాప్రతినిధులు

**కొత్తూర్, జనవరి 21, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్‌నాయక్ రూ.2లక్షలు ఆర్థిక సహకారంతో గ్రామంలో శ్రీసంత్ మహారాజ్ ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. ఈ నాటక ప్రదర్శన శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం మధ్యాహ్నం వరకు వీధి నాటకం నడిచింది. ఇన్ముల్ నర్వ గ్రామస్థులు సంత్‌సేవాలాల్ భక్తులు గ్రామంలో నాటక ప్రదర్శనను తిరిగించడానికి వీధి పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

**నాటి చరిత్రను ఇప్పటి తరానికి తెలిపేందుకే**

**శ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ వీధి నాటకం....**

శ్రీసంత్‌సేవాలాల్ జీవిత చరిత్రను నేటితరం ప్రజలకు తెలియజేసేందుకు ప్రతియేటా గ్రామంలో సేవాలాల్ మహారాజ్ వీధి నాటకం నిర్వహిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్‌నాయక్ తెలిపారు. మరియమ్మ యాడి అంశ వల్ల శ్రీసేవాలాల్ మహారాజ్ జన్మించడాని తెలిపారు. ఆదివాసుల యొక్క దశ, దిశను మార్చిన గొప్ప వ్యక్తి శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ అని ఆయన కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను నేటి సమాజానికి, యువతకు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని గోపాల్‌నాయక్ స్పష్టం చేశారు. అనంతరం నాటకాన్ని ఆడించిన పంతులు బీమ్లానాయక్‌ను గోపాల్‌నాయక్ ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ శోభాలింగంనాయక్, బీఆర్ఎస్ నాయకులు మిట్టునాయక్, దశరథనాయక్, పాత్లావత్ గోవింద్‌నాయక్, లౌడియా చందర్‌నాయక్, మోహన్‌నాయక్, రామునాయక్, సభావత్ కోటినాయక్, గోపినాయక్, వాసునాయక్, సోమ్లానాయక్, సభావత్ శంకర్, పూజారి కుమార్‌నాయక్, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**- టిడిపి తాండూరు ఇంచార్జ్ సూరజ్‌సింగ్ ఠాగూర్**



అన్నధాన కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

**తాండూరు, జనవరి 21, ప్రభాతవార్త :**
ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలుగుదేశం పార్టీ తాండూరు నియోజకవర్గ ఇంచార్జ్ సూరజ్‌సింగ్ ఠాగూర్ అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని ఆదర్శనగర్ కట్టమైసమ్మ దేవాలయంలో తెలుగుదేశం పార్టీ తాండూరు నియోజకవర్గ ఇంచార్జ్ సూరజ్‌సింగ్ ఠాగూర్‌తో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్‌నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆధ్మాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత అభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు దైవ భక్తికి కలిగిఉండాలని సూచించారు. కట్టమైసమ్మ దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఆలయ పునర్నిర్మాణానికి సుమారు రూ.25లక్షల వ్యయం అవుతుందని అన్నారు. దాతలు ముందకు వచ్చి ఆలయ పునర్నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మరోవైపు ఆలయ కమిటి సభ్యులు సూరజ్‌సింగ్ ఠాగూర్, విఠల్‌నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యదర్శి సుధాకర్, మాజీ కౌన్సిలర్ రమేష్, దిలీప్‌సింగ్, నరసింహులు, ప్రకాష్, బిజేపీ సీనియర్ నాయకులు భాను, పాపయ్య, రాములు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్మాయిల్ ఖాన్‌గూడలో కంటి వెలుగు

**-256 మందికి వైద్యసేవలు: చైర్మన్**



పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్‌గూడలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న చైర్మన్ కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:**
అంధత్వ నివారణకు కంటి సమస్యలున్న వారు ప్రభుత్వంచే చేపట్టిన ఉచిత కంటి వెలుగు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డులోని ఇస్మాయిల్ ఖాన్‌గూడలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని శనివారం చైర్మన్ సందర్శించారు. ఈ సందర్భంగా కంటి బాధితులకు అందుతున్న సేవలపై చైర్మన్ ఆరా తీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు వైద్య శిబిరం ద్వారా 437 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి సమస్యలున్న 43 మందికి కంటి అద్దాలు అందజేసినట్లు తెలిపారు. మరో 213 మందికి కంటి అద్దాలు తీసుకోవాల్సిందిగా వైద్యులు సూచించినట్లు తెలిపారు. కంటి బాధితులకు 30 రోజుల్లో కంటి అద్దాలు ఇంటింటికీ తిరిగి వైద్య సిబ్బంది అందజేస్తారని తెలిపారు. కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సందర్శించిన వారిలో చైర్మన్‌తో పాటు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమ ఉన్నారు.

## సేవా కార్యక్రమాలే లక్ష్యంగా కెఎస్‌ఆర్ ట్రస్ట్

**కుల్కచర్ల జనవరి21, ప్రభాతవార్త :**
అంబిక కుటుంబానికి అన్ని విదాలా అండగా ఉంటామని కెఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని గండిచెరువు తండాకు చెందిన జరుప్ల అంబిక రాంపూర్ ఆశ్రమ పాఠశాలలో 10తరగతి చదువుతూ అనారోగ్యం పాలయ్యిందని మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్ నిమ్స్ హస్పిటల్‌లో వైద్య చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలకు స్పందించి ఆయన ఆమె కుటుంబానికి చేయూత అందిస్తూ తక్షణ సహాయంగా 10,000రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన అంబిక నెల రోజుల క్రితం తండ్రి కూడా మరణించడంతో కుటుంబం తీవ్ర మానసిక క్షోభకు గురి అయ్యిందని కుటుంబసబ్యులకు కెఎస్‌ఆర్ ట్రస్ట్ తరుపున సేవలందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చాపలగూడెం సర్పంచ్ గండి లక్ష్మణ్, కుల్కచర్ల మాజి సర్పంచ్ డాక్టర్ జానకిరామ్, జేపిసి నాయకులు గాంగ్యనాయక్, తిరుపతయ్య, మొగులయ్య, నరేష్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపుదాం

**-ఎస్‌టీయూ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు**



ప్రచార కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతున్న ఎస్‌టీయూ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు

**వికారాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:**
ప్రశ్నించే గొంతుకను శాసన మండలికి పంపాలని, వజ్రాయుధం లాంటి ఓటు హక్కును ప్రశ్నించే గొంతుక ఉన్న అభ్యర్థికే ఓటు వేయాలని రాష్ట్రోపాధ్యా సంఘం జిల్లా ప్రధార కార్య దర్శి ఎన్.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం వికారాబాద్ మండలంలోని గొట్టముక్ల, మద్గుల్‌చిట్టంపల్లి, వెంకటాపూర్‌తాండ, శివారెడ్డిపేట్, ఆలంపల్లి, కొత్తగడ్డి, సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఎస్టీయూ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగరావు గెలుపునకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమస్యల సాధనకు నిరంతరం కృషిచేసి, శాసన మండలిలో తన వాణిని వినిపించే భుజంగరావును గెలిపించాలని ఆయన కోరారు. విద్యావ్యవస్థలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మాజీ అధ్యక్షులు ఎం.బసిరెడ్డి, ఎండీ.షఫీ, కార్యదర్శి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 28న మండల సర్వసభ్య సమావేశం

**ఆమనగల్లు, జనవరి21, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండల సర్వసభ్య సమావేశం జనవరి28న ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ ఫారూఖ్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి అనిత విజయ్ అధ్యక్షతన జరిగే సమావేశాన్ని మండల పరిషత్ సమావేశపు హాలులో ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. సమావేశానికి గౌరవ మండల పరిషత్ సభ్యులు, గ్రామ పంచాయతీల సర్పంచులు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

**మేడ్చల్, జనవరి 21. ప్రభాతవార్త :**
ఎస్సీ వర్గీకరణను బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ వడ్డేపల్లి శివకుమార్ మాదిగ డిమాండ్ చేశాడు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ తేపట్టే విదంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో బిజెపి రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి శనివారం గుండ్లపోచంపల్లిలోని ఆయన నివాసంలో నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడుతామని ఇచ్చిన మాట ప్రకారం బీజేపీ ప్రభుత్వం వెంటనే వర్గీకరణ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశాడు. మాదిగలు, మాదిగ ఉప కులాలు పడుతున్న గోసను కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సవివరంగా వివరించాలని కోరాడు. వెంటనే వర్గీకరణ బిల్లును తీసుకురావాలని డిమాండ్ చేశాడు. అలాగే మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 24న నిర్వహించే బిజెపి జిల్లా కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరాడు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మాజి ప్రధాన కార్యదర్శి బంగరిగళ్ల శంకర్ మాదిగ, ఎంఎస్‌పి మేడ్చల్ మండల అధ్యక్షుడు పరశురాం మాదిగ, నాయకులు తుడుం రమేష్ బాబు మాదిగ, స్వామి మాదిగ, గుండ్లపోచంపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు కుండ భానుచందర్ మాదిగ, రవి మాదిగ, మహేష్ మాదిగ, సురేష్ మాదిగ, శివకుమార్ మాదిగ, గోపి రాజేష్ మాదిగ, కరుణాకర్ మాదిగ, రాజు మాదిగ, దినేష్ మాదిగ, రఘు మాదిగ, స్వామి మాదిగ పాల్గొన్నారు.



బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## యువతపైనే దేశ భవిత

**-వాలీబాల్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే**



మజీద్ మామిడిపల్లిలో వాలీబాల్ క్రీడలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**నందిగామ జనవరి21, ప్రభాతవార్త :**
యువతపైనే దేశ భవితవ్యం ఆధారపడి ఉందని, చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం నందిగామ మండలం మజీద్ మామిడిపల్లి గ్రామంలో గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 3వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్వేశాలు ,కల్మశాలు వంటి చెడు వ్యసనాలను వీడనాడి సన్మార్గంలో నడవాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆట క్రీడల వల్లే సాధ్యమవుతుందన్నారు. జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ మాట్లాడుతూ.. క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ,ఉత్తేజానిస్తుందన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభ పాటవాలను, వారి నెపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ క్రీడలు దోహద పడతాయన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటముల సమానంగా భావించి క్రీడా స్పూర్తిని ప్రదర్శించాలని సూచించారు. గ్రామీణ యువకుల మధ్య స్నేహసంబంధాలను ,ఐక్యతను చాటి విధంగా టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, సర్పంచ్‌లు గోవిందు అశోక్, చంద్రారెడ్డి, జెట్టకుమార్, జె.కె నర్సింలు, చెగూరు సింగిల్ విండో చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ ఎం.విఠల్, మాజీ సర్పంచ్ పట్వారీ శ్రావణ్, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు శరత్, టోర్నమెంట్ నిర్వాహకులు చీకూరిత సుదర్శన్, ఆర్గనైజర్స్ ఎ.మహేష్, ఎ.శ్రీధర్, శివకృష్ణ, మోసిన్, రవి, నాయకులు గడ్డం శ్రీనివాస్, కాట్న శ్రీశైలం, కాట్న జ్ఞానేశ్వర్, మొహినోద్దిన్, ఎండి బేగ్, రామక్రిష్ణా రెడ్డి, శ్రీనివాస్, నర్సింలు, ప్రతాప్ రెడ్డి, చీకుర్తి సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పాదయాత్ర

**యాచారం, జనవరి21, ప్రభాతవార్త..**
గడప గడపకు వాడ వాడకు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి వెళ్ళి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజనివేదన పాదయాత్ర నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాజి జడ్పిటిసి కర్నాటి రమేష్‌గౌడ్ తెలిపారు. శనివారం యాచారం మండల పరిదిలోని నందివనపర్తి గ్రామంలో నందిశ్వరాలయం ప్రాంగాణంలో పాదయాత్ర ప్రారంభోత్సవ సభ ప్రాంగాణం ఏర్పాట్లను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చబాష, నాయకులు బిఎన్‌రెడ్డిట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజి సర్పంచ్ వర్త్యవత్ రాజునాయక్, పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, సర్పంచ్ ఉదయశ్రీరవిందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గోవర్ధన్‌రెడ్డిలు కలిసి పరిశిలించారు. ఏర్పాట్లలలో ఎక్కడ తగ్గకుండా ఉండాలని నాయకులు కార్యకర్తలు అందరు సమన్వయంతో పనిచేయాలని రమేష్‌గౌడ్ సూచన చేశారు. ఈ సందర్బంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతు.. కాంగ్రెస్ పార్టి, బారతీయ జనతపార్టిలు తమ ఉనికి కాపాడుకోవడానికే పనికిమల్లిన అరోపనలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చెపట్టిన సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రలకు అదర్శంగా నిలిచాయని అన్నారు. ప్రజానివేదన పాదయాత్ర ద్వార ప్రశాంత్‌కుమార్‌రెడ్డి నిరుపేదల అందాల్సినవి పోందాల్సిన సంక్షేమ పథకాలను తీసుకవెళ్ళి వారి సమస్యలను విన్నున్నట్లు పెర్కోన్నారు. గడప గడపకు వెళ్ళి ప్రజల సాదక బాదకాలను తీర్చగల నాయకుడే నిజమైన నాయకుడని కోనియాడారు. ఎన్నికల సమయంలోనే వచ్చి ఒట్లు అడిగే వారిని నమ్మవద్దని మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చెపట్టిన కార్యక్రమాలను గుర్తుచేశారు. ప్రజ సమస్యల పై స్పందించి వారికోసం నిరంతరం అందుబాటులో నియోజకవర్గం క్యాంపు కార్యలయం నుండే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సేవలు అందించారని అలాగే ప్రశాంత్ కుమార్ రెడ్డి సేవలు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కారింగ్ యాదయ్య, బిఆర్ఎస్ పార్టి నాయకులు యాదయ్యగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు పంది సుధాకర్, కోండాపురం శ్రీశైలం, మండలి గోపాల్, యాదయ్య పాల్గోన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కర్నాటి రమేష్‌గౌడ్

## విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

### డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి



పూడూరు జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ను అందజేసిన అనంతరం విద్యార్థులతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి, తదితరులు

**పూడూరు, జనవరి 21, ప్రభాతవార్త :**
విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉత్తమ ఫతితాలు సాధించే అవకాశం ఉందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. బిఎంఆర్ ఫౌండేషన్ అద్వర్యంలో శనివారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ, పూడూరు, మంచన్‌పల్లి, సోమన్‌గుర్తి గ్రామాల జిల్లా పరిషత్తు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్ (గైడ్స్)ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి నిమోజకవర్గంలో సుమారు 4వేలమంది పేద వర్గాలకు చెందిన విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించడం జరుగుతుందని వివరించారు. ఈ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తనవంతు సహాకారంగా బిఎంఆర్ ఫౌండేషన్ తరపున స్టడీ మెటీరియల్స్‌ను అందజేస్తున్నామని అన్నారు. 10 తరగతి ప్రీఫైనల్ పరీక్షలకు ముందుగానే ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా మండల స్థాయిలో అవైర్నెస్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సోమన్‌గుర్తి గ్రామంలో అనారోగ్యానికి గురైన రామయ్య, బాయికాడి యాదయ్యలను పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున మూడు కుటుంబాలకు మొత్తం రూ.15వేల ఆర్థికసహాయాన్ని సర్పంచ్ సంధ్యా భాస్కర్‌రెడ్డితో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు నవ్యా నర్సింహ్మారెడ్డి, సంధ్యా భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మల్లేష్, సొసైటీ డైరెక్టర్ శ్రీశైలంగౌడ్, ఎస్ఎంసి చైర్మన్‌లు తాజుద్దీన్, వెంకటేష్, వీరయ్య, నాయకులు మొగులయ్య, భాస్కర్‌రెడ్డి, గంగాధర్‌గౌడ్, సిరాజ్, శివ, నరేష్, అజయ్, నవీన్, శివారెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల గొంతుకనై ఉంటా

**షాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :**
ఉపాధ్యాయుల గొంతుకనై పనిచేస్తానని టీఎస్‌యూపీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని షాబాద్ బాలుర, బాలికలు, హైతాబాద్, పోతుగల్, రేగడిదోస్వాడ, తాళ్లపల్లి, కేజీబీవీ తదితర ఉన్నత పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... నిజాయితీగా, వ్యక్తిగత పైరవీలకు దూరంగా ఉంటూ ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఒక ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పనిచేస్తున్నారు. ఆయనకు తోడుగా నన్ను శాసన మండలికి పంపించాలని, మేధావుగా ఓటు అనే వజ్రాయుధాన్ని ఆలోచించి ఉపయోగించుకోవాలన్నారు. సంఘం ఆశయాల ప్రకారం చుక్కా రామయ్య, నాగేశ్వర్ వారసునిగా కొనసాగుతానని, ఒక అవకాశం ఇవ్వండని కోరారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, జిల్లా కార్యదర్శి వెంకటప్ప, జిల్లా కార్యదర్శి శివారెడ్డి, షాబాద్ బాధ్యులు బాలకృష్ణ, ప్రభాకర్, శ్రీనివాస్, నాయకులు ఈశ్వరయ్య, నరసింహా, పరమేశ్వర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ప్రచారంలో పాల్గొన్న మాణిక్‌రెడ్డి

## ఘనంగా ఆంజనేయ స్వామి పల్లకి సేవ



పల్లకి సేవలలో భక్తులు...

**షాద్‌నగర్, జనవరి 21, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే ఆంజనేయ స్వామి పల్లకి సేవ శనివారం ఘనంగా నిర్వహించారు. అమావాస్యను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక హోమం, గోపూజ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి పల్లకి సేవలను ఎంతో వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామి పల్లకి మోస్తూ భక్తిగీతాలు ఆలపిస్తూ భక్తిలో పరవశమైపోయారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు హైదరబాద్‌కు చెందిన జై కిషన్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు, అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమార్‌గౌడ్, వసంతరావు, బాలానగర్ అనంతరెడ్డి, తోకల దామోదర్‌రెడ్డి, అన్నారం రఘుగౌడ్, ఆంజనేయులుగౌడ్, కొత్తూరు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూర్‌లో ఘనంగా శని అమావాస్య



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న భక్తులు

**కొత్తూర్, జనవరి 21, ప్రభాతవార్త :**
శని అమావాస్య సందర్భంగా మదనపల్లి వద్ద గల శనీశ్వరాలయంలో కొత్తూర్ పురపాలక కేంద్రానికి చెందిన అరవింద్ మిర్జా నేతృత్వంలో ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు ఉదయం వేళ అల్పాహారం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శని అమావాస్య సందర్భంగా శనీశ్వరుని దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసర ప్రాంతాలతో పాటు హైవే రోడ్డు కూడా చాలా దూరం వరకు భక్తుల వాహనాలతో కిక్కిరిసిపోయాయి. ప్రతి శని అమావాస్యకు వేల సంఖ్యలో తరలివస్తున్న భక్తులందరికి అరవింద్ మిర్జా ఆధ్వర్యంలో అల్పాహారం, అన్నదానాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో నిర మ్మల్, సజ్జన్లాల్, హుక్మీచంద్, నేమిచంద్, హీరాలాల్, అశోక్‌కాలు, మనోజ్, అమిత్, సర్వన్, తారాచంద్, వినోద్, రాకేష్ తదితరులు ఉన్నారు.

## హిందూధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి



పూజారిని సన్మానిస్తున్న బిజేపి నాయకులు

**కుల్కచర్ల, జనవరి21, ప్రభాతవార్త :**
హిందూధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం చిగించాలని కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాద్యక్షుడు కిరణ్‌కుమార్ భూనేటి, కుల్కచర్ల మండల అద్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామ పంచాయతీలోని హనుమాన్ దేవాలయ పూజారి దంపతులను ఆయన ఘనంగా సన్మానించి నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడుకోవలసిన భాద్యత ప్రతి ఒక్క హిందువుపై ఉందని ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగిఉండి భారతదేశ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. యువత పెడదారిన పోకుండా సన్మార్గంలో నడుస్తూ కులమతాలకు అతీతంగా హిందువుననే భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహసాలు, పురాణాలు సనాతన ధర్మాన్ని కాపాడుకుంటూ తను సన్మార్గంలో నడుస్తూతోటి వారికి ఆ మార్గంలో నడిచే విదంగా కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అద్యక్షుడు గడుసు మహిపాల్, పూడూర్ మండల అద్యక్షుడు జాజుల అనిల్, వార్డు మెంబర్ కామునిపల్లి నర్సిములు, భజన మండలి అద్యక్షుడు సున్నలి అంజిలయ్య, లక్కపల్లి నర్సిములు, యువజన సంఘ సబ్యుడు గడుసు శ్రీనివాస్, శ్రీశైలం, అశోక్, కేషవులు, నరేష్, భరత్, బాలకృష్ణ, రామకృష్ణ, ఆంజనేయులు కృష్ణ, నర్సిములు, మల్లేష్, రవి మరరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం

**-లయన్ డాక్టర్ దామోదర్‌రెడ్డి**




ఆమనగల్లులో ఈ-వేస్టు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ దామోదర్‌రెడ్డి

**ఆమనగల్లు, జనవరి21, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరూ బాధ్యత స్వీకరించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని లయన్ రాంరెడ్డి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ దామోదర్‌రెడ్డి అన్నారు. భూమండలంపై జీవరాశి మనుగడ సాధించాలంటే పెరిగిపోతున్న ఊష్ణతాపాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ పాటుపడేందుకు లయన్స్‌క్లబ్ తమవంతు కృషి చేస్తుందని, అందుకు ప్రజలకు అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తుందని దామోదర్‌రెడ్డి వివరించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఈ-వేస్టు కలెక్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. నటరాజ్ మెడికల్ హాల్ దగ్గర ఏర్పాటు చేసిన కేంద్రాన్ని క్లబ్ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, పాస్టు రీజియన్ చైర్మన్ మెండేటి చంద్రశేఖర్, డిస్ట్రిక్ట్ చైర్మన్ నటరాజ్ యాదయ్యగుప్త, రీజియన్ చైర్మన్ బావండ్ల వెంకటేశ్, రీజియన్ సెక్రటరీ వీరమల్ల వెంకటస్వామిలతో కలిసి డాక్టర్ దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ-వేస్టు కలెక్షన్ సెంటర్‌లో నిరుపయోగకరంగా మారిన ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరిస్తామన్నారు. పాడైపోయిన టీవీలు, కంప్యూటర్లు, ల్యాబ్‌ట్యాబ్‌లు, సెల్‌ఫోన్‌లు, రిమోట్, రైస్‌కుక్కర్, ఫ్రిజ్, స్టెబిలైజర్, ఐరన్ బాక్స్‌లతోపాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సేకరిస్తామన్నారు. నియోజకవర్గం మొత్తం ఈ-వేస్టు కలెక్షన్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు లయన్ ప్రతినిధులు తెలిపారు. ప్రజలు బాధ్యత స్వీకరించి వేస్టు కలెక్షన్ సెంటర్‌లను ప్రోత్సహించాలని సూచించారు. జీవన విధానంలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగ శాతం అంచనాలకు మించి పెరిగిపోయాయని, కాలక్రమంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ వస్తువులు నివాసాలలో ఎన్నో వృధాగా మిగిలిపోతున్నాయన్నారు. వాటి మూలంగా పర్యావరణ కాలుష్యం ఏర్పడి మానవునితోపాటు జీవరాశి మనుగడకు ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొందని దామోదర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలుగుతూ పర్యావరణ పరిరక్షణను కాపాడుకుందామని ఆయన కోరారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, కర్నాటి కొండల్‌రెడ్డి,, క్లబ్ పిఆర్ఓ పాష, పి. వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

**శామీర్‌పేట, జనవరి 21, ప్రభాతవార్త**
శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద 2023నూతన సంవత్సరం గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. శనివారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సత్యనారాయణ సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నర్ల రాములు, అలియాబాద్ గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, శామీర్‌పేట ఉపసర్పంచు నర్ల రమేశ్, కట్టమైసమ్మ ఆలయ చైర్మన్ బి.ప్రభా కర్‌యాదవ్, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్ పలువురు నాయకులు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య మాట్లాడుతూ గొల్లకురుమల ఐక్యతక నూతన క్యాలండర్ దోహదపడుతుందన్నారు. అనేకమైన సమస్యలు ఉన్నట్లు 559, 1016జిఓలు గొర్రెల కాపరులకు భీమాపథం, గొర్రెలకు ఇన్సురెన్స్ ప్రవేశపెట్టాలన్నారు. పశువైద్యుల ఖాళీలు భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గొర్రెకాపరుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగిన దృశ్యం